క్లుప్తంగా

నర్సరీ పరిశీలన



పలిమెల: మండలంలోని పంకెన జీపీ నర్సరీని ఎంపీఓ ప్రకాశ్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలు సకాలంలో నాటి వాటికి క్రమం తప్పకుండా నీటిని అందించాలని సిబ్బందికి సూచించారు. హరితహారం సమయం వరకూ మొక్కలు పెరిగేలా చర్య తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, నర్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం



మహాముత్తారం: మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని గురువారం ఎంపీపీ రత్నం సుభద్ర, సర్పంచ్ లక్ష్మిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, ఏఈ రమేష్‌బాబు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వసతులు కల్పించాలి



ఏటూరునాగారం: మండల కేంద్రంలో షైనింగ్ స్టార్ పాఠశాలలో వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ ఏటూరునాగారం డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాఠశాల ఇరుకుగా ఉందని సరైన గ్రౌండ్ లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భైరేష్, స్వామి, బాలు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం

వాజేడు: ఏపీటి మిర్చి బాండ్ కంపెనీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు దినేష్, వసుందర రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందించారు. సుమారుగా 100 మంది రోగులు ఈ వైద్య శిబిరంలో పరీక్షలను చేయించుకున్నారు.

'ఎంపీ టికెట్ మాదిగలకు కేటాయించాలి'

కాటారం: లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ టికెట్ అన్ని పార్టీలు ఎస్సీ సామాజిక వర్గమైన మాదిగలకు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో అన్ని పార్టీలు ఎస్సీ మాల, నేతకాని వర్గాలకు ఎంపీగా అవకాశం ఇచ్చాయని పేర్కొన్నారు. ఎస్సీ సామాజిక వర్గమైన మాదిగ కులానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఉన్నందున రానున్న ఎన్నికల్లో ఎంపీ టికెట్ మాదిగలకు కేటాయించాలని తెలిపారు.

పరామర్శ

శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కాలేశ్వరం నర్సయ్య తల్లి ఉప్పలమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి గురువారం పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

జాతర షాపుల నిర్వహణకు వేలం

నల్లబెల్లి : మండలంలోని నాగరాజుపల్లి సమ్మక్క-సారలమ్మ మద్దిమేడారం జాతర సందర్భంగా షాపులనిర్వహణకు జాతర ఇన్‌చార్జ్ ఎండోమెంట్ అధికారి భిక్షమాచారి గురువారం వేలం నిర్వహించారు. దేవాదాయ శాఖ మహబూబాబాద్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ కవిత పర్యవేక్షించారు. కొబ్బరికాయలు, బెల్లం, కూల్ డ్రింక్స్, కోళ్ల విక్రయాలకు షాపులు ఏర్పాటు చేసుకునేందుకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు వేలం నిర్వహించగా మొత్తం రూ.1,25,800 ఆదాయం వచ్చింది. మరో రెండ్రోజుల్లో పుట్నాలు, మరమరాలు, లడ్డు, పులిహోర, అమ్మవార్ల ఫొటోల విక్రయానికి, పుట్టు వెంట్రుకల సేకరణకు వేలం నిర్వహిస్తామని భిక్షమాచారి చెప్పారు. ఆసక్తి కలిగిన వ్యక్తులు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోనె శ్రీదేవి, ఆలయ కమిటీ చైర్మన్ గాదె సుదర్శన్‌రెడ్డి, నాయకులు ఎరుకల రవీందర్‌రెడ్డి, చిట్యాల సీతారాంరెడ్డి ఉన్నారు.

ఓటు హక్కు అమూల్యమైనది



గోవిందరావుపేటలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రవీణ్



వెంకటాపురం(కె)లో..

ఏటూరునాగారం: ఓటు హక్కు అమూల్యమైనదని తహసీల్దార్ ఖాజామొహినొద్దీన్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, బీఎల్ఓలు, రెవెన్యూ సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలనలో ఉంటున్న ప్రజలందరికీ సమానా హక్కులు, విధులున్నాయన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును పొందాలన్నారు. స్థానిక బీఎల్ఓలు, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ జిల్లా క్వాలిటీ కంట్రోల్ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి, హెడ్మాస్టర్ సాంబశివరావు, డీటీ రాజేశ్వర్‌రావు, రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం: ప్రతిజ్ఞ చేస్తున్న టీచర్లు, విద్యార్థులు

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గోవిందరావుపేట హై స్కూల్ నుంచి దుంపెల్లిగూడెం రోడ్డు సర్కిల్ వరకు తహసీల్దార్ రాజు కుమార్, ఎంపీడీఓ ప్రవీణ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం సీనియర్ సిటిజన్స్ సామ మోహన్ రెడ్డి, సామ పూలమ్మలను సత్కరించి, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే మండలంలోని చల్వాయి గ్రామంలో హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు మల్లారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బందితో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్స్ అరుంధతి, అలివేలు, మోక్ష బీఎల్ఓలు సాంబయ్య, వెంకన్న పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ సెంటర్ మీదుగా జగదాంబ సెంటర్, శివాలయం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాయం రమణ, సర్పంచ్ చిడెం యామిలి, తహసీల్దార్ సర్వర్ పాషా, డిప్యూటీ తహసీల్దార్ మహేందర్ ఎంపీటీసీ కొండపర్తి సీతదేవి, అంగన్ టీచర్లు, అరుణ కుమారి, మీనాకుమారి, నాయకులు అచ్చా నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.

వాజేడు: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో గురువారం తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సదర్భంగా ఓటు హక్కు విలువను తెలుపుతూ పలు నినాదాలను చేశారు. అనంతరం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ఉద్యోగులు మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ, ఎంఈఓ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ రాహుల్ చంద్రవర్మ, ఆర్ఐ రాజు ఉన్నారు.



వెంకటాపురం(కె): ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థులు



వాజేడులో..

చిట్యాల: 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై జంగిలి రమేష్, డిప్యూటీ తహసీల్దార్ శివతేజ అన్నారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టి ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీఓ రామయ్య, ఎంఈఓ రఘుపతి, ఎంపీఓ రామకృష్ణ, ఆర్ఐ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘుపతి, సర్పంచ్ ఇరుకుల పాటి పూర్ణ చందర్‌రావు ఉన్నారు.

సమాజ మార్పు ఓటుతోనే సాధ్యం



మాక్ పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

ములుగు రూరల్: సమాజ మార్పు ఓటుతోనే సాధ్యమవుతుందని జిల్లా కేంద్రంలోని సన్ రైజర్స్ పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని అన్నారు. ఓటు విలువపై , దాని వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓటు వినియోగంతో ప్రజా సమస్యల పరిరక్షణే ధ్యేయ్యంగా పాలకవర్గాన్ని ఎనున్నకునే అవకాశం ఓటు చేతుల్లో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ టీచర్ అజ్మీరా రతన్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ జనార్దన్, సూరయ్య, శ్రీనివాస్, రాజువర్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి పత్రాలు కలిగి ఉండాలి



చిట్యాల: వాహనాన్ని తనిఖీ చేస్తున్న సీఐ



గోవిందరావుపేటలో..

చిట్యాల: ప్రతి వాహనదారుడి వద్ద వాహనాల అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సీఐ వేణుచందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి వాహనాదారుడు అనుమతి పత్రాలు దగ్గర ఉంచుకోవాలని కోరారు. అలాగే ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని అన్నారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వకూడదని తెలిపారు. మద్యం తాగి వాహనాలను నడపొద్దని నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జంగిలి రమేష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

గోవిందరావుపేట: మడలంలోని పస్రా పరిధిలో ఎస్సై షేక్ మస్తాన్ గురువారం విస్తృత తనిఖీలు చేపట్టారు. 75వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహించామని ఎస్సై తెలిపారు. తనిఖీలో భాగంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వాహన దారుల వివరాలు తెలుసుకున్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి



కంప్యూటర్‌ను బహూకరిస్తున్న దాతలు

ఏటూరునాగారం: విద్యతోనే సమాజ అభివృద్ధి చెందుతుందని విద్యాశాఖ జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి బద్దం సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నార్త్ ఏటూరునాగారం ప్రభుత్వ పాఠశాలకు హనుమకొండ జిల్లా నడికుడ మండలం రాయపర్తికి చెందిన రాచర్ల శ్రీకాంత్ మాధవి దంపతులు రూ.45 వేల విలువ చేసే కంప్యూటర్, ప్రింటర్, మూడు స్టాండ్ ఫ్యాన్లను బహూకరించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుల కోసం దాతలు ముందుకు వచ్చి ఇలాంటి వస్తువులు ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం దాతలు శ్రీకాంత్ మాధవి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పనలో భాగం పంచుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు. అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ ఈసం రామ్మూర్తి, ప్రధానోపాధ్యాయుడు వాంకుడోత్ రాజు, సాంబయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం సాంబశివరావు, మండల నోడల్ ఆఫీసర్ మల్లయ్య, ఉపసర్పంచ్ అరుణ, ఎస్ఎంసీ చైర్మన్ రాజేష్, వైస్ చైర్మన్ హిమబిందు, ఉపాధ్యాయులు అంబరీశాని జయమ్మ, వాంకుడోత్ రాంబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు తనిఖీ చేయాలి



మహాముత్తారం: మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు



పలిమెల: మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్



రేగొండ: సమావేశంలో పాల్గొన్న అధికారులు

మహాముత్తారం: మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను మండలస్థాయి అధికారులు తనిఖీ చేసి వాటి వరాలను నమోదు చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రావు సూచించారు. మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండలస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో తనిఖీ సమయంలో నోట్ చేసుకోవల్సిన వివరాలను మండలస్థాయి అధికారులకు వివరించారు. అదే విధంగా మండలంలోని వివిధ గ్రామాల్లోని వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వాటి నిర్మాణాల వివరాలను సంబంధిత ప్రొఫార్మర్‌లో పూర్తి చేసి జీపీఎస్ ఫొటోతో అప్‌లోడ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, వైద్యాధికారి సందీప్, ఏఓ సతీష్, పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు, ఏఈ రమేషబాబు, మండల విద్యాధికారి దేవానాయక్, ఏపీఎం రామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మమత, భాగ్యలక్ష్మి, ఐకేపీ సీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

పలిమెల: మండలంలోని ఆయా గ్రామాల్లో స్వచ్ఛ భారత్‌లో భాగంగా నిర్మించిన మరుగుదొడ్ల పెండింగ్ బిల్లుల కోసం తనిఖీ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కమిటీ సభ్యులు మండలంలోని ఆయా గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి పెండింగ్‌లో ఉన్న టాయిలెట్స్ ఫిజికల్ స్టేటస్ తనిఖీ చేసి వెరిఫికేషన్ ఫామ్‌తో కూడిన నివేదిక అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రకాష్‌రెడ్డి, ఏపీఓ సునీత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రేగొండ: మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శామ్యుల్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ సురేందర్ అధ్యక్షతన గురువారం మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శామ్యుల్ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలలో తనిఖీకి సంబంధించిన సలహాలు, సూచనలు అధికారులకు తెలిపారు. గ్రామాలలోని వ్యక్తిగత మరుగుదొడ్లను పంచాయతీ కార్యదర్శులు వెళ్లి, పరిశీలించి దానికి సంబంధించిన ప్రొఫార్మాను పూర్తి చేసి, జీపీఎస్ ఫొటోతో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, రవికుమార్, ఏఓ వాసుదేవరెడ్డి, ఎంపీఓ రామ్‌ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఐకేపీ సీసీలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు



మాట్లాడుతున్న చర్పా రవీందర్

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారంలో జాతర సందర్భంగా జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే మంత్రి సీతక్కపై బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని సీతక్క యువసేనా జిల్లా అధ్యక్షుడు చర్పా రవీందర్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అభివృద్ధి పనులపై అవగాహన లేని నాయకులు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కమీషన్లు తీసుకున్నా వాళ్లు ఇప్పుడు కూడా అవినీతి జరుగుతుంది అనుకోవడం అవివేకమన్నారు. జాతర అభివృద్ధి పనులు, ఏర్పాట్లు నాణ్యతతో శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కాల్వపల్లి ఊరట్టం రోడ్డును గత ప్రభుత్వంలో నాయకులు పట్టించుకోవడం లేదన్నారు. మంత్రి సీతక్క మొదటిసారి మేడారం పర్యటనకు వచ్చిన సందర్భంగా రోడ్ల నిర్మాణాలకు రూ. 5కోట్లు కేటాయించిందన్నారు. జాతర విజయవంతానికి కృషి చేయాల్సిన నాయకులు రాజకీయా స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రభుత్వంపై ఆరోపణలు తగదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇర్ప వెంకట్, భిక్షపతి ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిన నాయకులు



హైదరాబాద్‌కు వెళ్తున్న నాయకులు

టేకుమట్ల: హైదరాబాద్‌లో నిర్వహించిన బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ తరగతులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు గురువారం హైదరాబద్‌కు తరలి వెళ్లారు. తరలిన వారిలో దాసారపు సదానందం, సట్ల కొమురయ్య, మాదం కొమురయ్య, నామని రాజేందర్, మోతె రాజమౌళి, శాస్త్రాల కిరణ్, చింతలపెల్లి స్వామిరావు గట్టయ్య, తోడేటి కుమార్, కత్తి సంపత్, కృష్ణారెడ్డి, సంపత్, కూర వెంకటరాజిరెడ్డి, కిరణ్‌రావు, బోండ్ల మహేష్ ఉన్నారు.

పంటల సస్యరక్షణకు చర్యలు



పంటలను పరిశీలిస్తున్న అధికారులు, రైతులు

ములుగు రూరల్: యాసంగిలో సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ స్థానం శాస్త్రవేత్త నాగభూషణం అన్నారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని రాంచంద్రాపురం పంచాయతీ పరిధిలోని లక్ష్మారెడ్డిపల్లి, శివతండా గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న పంటలను వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించారు. యాసంగిలో వరికి సోకే మొగి పురుగుకు రైతులు ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా కార్టాప్‌హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వరి సాగులో జింక్ లోపానికి జింక్ సల్ఫేట్ లీటరు నీటికి 2 గ్రాములు కలిపి పిచికారీ చేయాలన్నారు. అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజల్ ద్రావణాన్ని లీటరు నీటికి 2.5 గ్రాములు కలిపి పిచికారీ చేయాలన్నారు. మొక్కజొన్న సాగులో కత్తెర పురుగు నివారణకు ఎమోమెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రాము లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 0.4 మిల్లీ లీటర్ల చొప్పున పిచికారీ చేయాలన్నారు. పెసర సాగులో తామరపురుగు నివారణకు ఫ్రిపోనాల్ 2 మిల్లీ లీటర్లు వాడి కట్టడి చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ శాస్త్రవేత్తలు శ్రవన్ కుమార్, పద్మజ, ములుగు వ్యవసాయ అధికారి మునుకుంట్ల సంతోష్, విస్తర్ణ అధికారి నూతన్, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: మండలంలోని పెద్దతూండ్ల శివారులోని వరి పంట పొలాలను మండల వ్యవసాయ అట్టి సుధాకర్ గురువారం క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా వరిలో కాండం తొలుచు పురుగు అధికంగా ఉన్నట్లు సుధాకర్ తెలిపారు. అధికారుల సూచనలు పాటించాలన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న జర్నలిస్టులు



నగదు అందజేస్తున్న గ్రామస్తులు

ఏటూరునాగారం: మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్టు శివలింగప్రసాద్ తండ్రి వెంకటయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.10వేలు సేకరించి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నూక ప్రభాకర్, చింతలపల్లి వెంకటేశ్వర్లు, అలువాల శ్రీనివాస్, జూపాక కృష్ణ, ఎగ్గడి రవి, బట్టు గోపి, నాగరాజు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల పరిధిలోని నాయకులగూడెం గ్రామానికి చెందిన కర్ర సమ్మయ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడతూ వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాడు. దీంతో శివాపురం గ్రామానికి చెందిన యువకులు, గ్రామస్తులు విరాళాలు సేకరించి రూ.ఐదు వేలను గురువారం ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెంకట్, కొండ రెడ్డి, సత్యం, పానెం సత్యనారాయణ, బాను, రాగం వెంకటేశ్వర్లు, పానెం వెంకట్రావు తదితరులు ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత



పట్టుకున్న గోవులు

మహదేవపూర్: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బొమ్మపూర్ క్రాస్ వద్ద టాటా మ్యాజిక్‌లో అక్రమంగా తరలిస్తున్న గోవులను గురువారం ఏబీవీపీ, వీహెచ్‌పీ కార్యకర్తలు పట్టుకొని పోలిస్టేషన్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. పలిమెల మండలం సర్వాయిపేట గ్రామం నుంచి వస్తున్న(8) గోవులను పట్టుకొని పోలిస్టేషన్‌కు సమాచారం అందించారు. వేంటనే పోలీసులు స్పందించి గోవులను ఒకచోట ఉంచి టాటా మ్యాజిక్‌ను పోలిస్టేషన్ తరలించారు. గోవుల యాజమానులను విచారించి అక్రమంగా అయితే గోశాలకు పంపించడం జరుగుతుందని ఎస్సై ప్రసాద్ తెలిపారు.